# దయ్యం పట్టింది

మాచిరాజు సావిత్రి

మానవుడు ఇంత ప్రగతి సాధించిన ఈ రోజుల్లో కూడా ఇంకా దయ్యాలూ, దూలాలూ పట్టుకు వేళ్ళాడుతున్నాయేమిటి? అని నామీద విసుక్కోకండి. నన్ను పట్టిన దయ్యం మామూలుది కాదు. ఆ మాటకు వస్తే ఈనాడు మనం సాధించిన ప్రగతే లేకపోతే ఈ దయ్యమూ ఉండేది కాదు, నాకీ అవస్థలూ ఉండేవి కావు.

నేను చదివిన చదువుతోనూ, సంపాదించిన విజ్ఞానంతోనూ నా మానసిక వికాసం చాలా పెరిగిపోయింది. ఇంతలా పరిపక్వత చెందిన నా వ్యక్తిత్వంలో మన సాంప్రదాయాలకూ, ఆచారాలకూ, ఇతర "మూఢ నమ్మకాలకూ" చోటు లేకపోయింది. ప్రగతి, విజ్ఞానం, నాస్తికత్వం అనే త్రిమూర్తులతో నేనొక కొత్త మతాన్ని నమ్ముకున్నాను. క్రిస్టియన్ మిషనరీలలాగా, నేను స్వంతంగా సృష్టించిన ఈ మతాన్ని అమాయక ప్రజలందరికీ పంచిపెట్టాలని సంబరపడి, ఒక పల్లెటూరిలో ఉద్యోగం సంపాదించి తిరుపతికి వెళ్ళే యాత్రికుడులాగా వెళ్ళాను.

అవి యుద్ధం రోజులు. ఒక రోజు అలా నడిచి వెళ్తూంటే నా పాలమనిషి రంగమ్మ ఎదురుపడి, నా చేతిలో ఒక కాగితం ఉంచి, చదవమంది.

"రంగమ్మా! ఇలా ప్రతిదానికీ ఇంకొకరిమీద ఆధారపడి ఉండడం నీకు నామోషీగా లేదూ? హాయిగా నువ్వూ చదవడం నేర్చుకోరాదా?" అని అడిగాను. సందర్భానుసారంగా ఇలాంటి సూచనలిస్తూంటే ఇలాంటివాళ్ళ మనస్సు నెమ్మదిగా మారుతుందని నా దృఢ నమ్మకం.

"ఇప్పుడు తీరిక లేదు, వచ్చే జన్మలో నేర్చుకుంటాలెండి. ముందు ఇదేంటో చదివి చెప్పండి," అని రంగమ్మ నన్ను తొందర చేసింది.

చదువు లేనప్పటికీ రంగమ్మ వాక్చాతుర్యం ముందు నేనెప్పుడూ ఓడిపోతూంటాను. ఆ కాగితం మీదకు దృష్టి మళ్ళించాను. వెంటనే నా భావాలు తారుమారైయ్యాయి. పరిహాసానికి బదులు పరితాపం నా మనసులో చోటు చేసుకుంది.

బహుశాః నా ముఖం మారడం చూచి కాబోలు, రంగమ్మ కంగారుగా, "ఏమైయిందయ్యా? తొందరగా చెప్పండి!" అన్నది.

నేను అతి కష్టం మీద గొంతుక సవరించుకొని, "రంగమ్మా! నీకు చెప్పటానికి నాకు నోరు రావడం లేదు. కానీ -- నువ్వు గుండె నిబ్బరం చేసుకుని వినాలి," అన్నాను. నా గొంతు తడారిపోయింది. ఆగి, శక్తి కూడదీసుకుని, మళ్ళీ ప్రారంభించాను. "సైన్యంలో ఉన్నాడే, నీ కొడుకు ... రాజు ..."

"ఆ! వాడికేమైంది?" ఆదుర్దాగా ప్రశ్నించింది.

"అతను ..." ఆ టెలిగ్రాం ని మళ్ళీ చదివి, ఉన్నదున్నట్టుగా అనువదించడానికి నిశ్చయించాను. "అతను కనిపించడం లేదనీ, బహుశా చనిపోయాడనీ, ప్రభుత్వం వాళ్ళు నీకు ..." అంతకు మించి నేను చెబుతున్నది రంగమ్మ రోదనలో మా ఇద్దరికీ కూడా వినిపించలేదు.

***

మర్నాడు పొద్దున్నే నేను రంగమ్మని చూడడానికి ఆమె ఇంటికి వెళ్ళాను. ఆమెకు వచ్చిన కష్టానికి నాకు సానుభూతి ఉన్నా, దాన్ని ఇలాంటి సందర్భాలలో ఎలా తెలుపాలో బొత్తిగా అనుభవం లేదు. రంగమ్మ చుట్టూ ఇద్దరు ముగ్గురు ఇరుగు పొరుగు వాళ్ళుకూర్చుని ఆమెను సముదాయించేందుకు ప్రయిత్నిస్తున్నారు. నేను వెళ్ళి ఏమనాలో తెలియక ఊరికే నుంచున్నాను. అలాంటి పరిస్థితిలో కుశలమడగడం నాకు హాస్యాస్పదంగా తోచింది. చివరికి, "రంగమ్మా, నేను చేయగలిగిన దేదైనా ఉంటే ... ఏర్పాట్లు చేయడంగానీ, డబ్బు గానీ ..." అని ఆగిపోయాను. నా మాటలకు అప్పుడప్పుడే కొంచెం ఉపశమిస్తున్న రంగమ్మ దుఃఖం మళ్ళీ ఉప్పొంగి ప్రవహించింది. ఆమె స్నేహితురాళ్ళు నన్ను కొరకొరా చూశారు. అవును మరి. వాళ్ళు పడిన పాట్లన్నీ వ్యర్థప్రయాసాలు చేశానుగా నేను!

"మన కష్ట సుఖాలు భగవంతుడికి తెలిసినంతగా మనకు తెలుస్తాయా? అన్నిటికీ వాడిమీద భారమేసి నమ్ముకుని ఉండాలి," అని వాళ్ళు మళ్ళీ ఓదార్పులు మొదలుపెట్టారు.

'మెట్ట వేదాంతాలూ, మూఢ నమ్మకాలూ' అనే నా ఉపన్యాసం -- నాకు అత్యంత ప్రీతికరమైనది -- ఇవ్వడానికి ఇది చాలా మంచి అవకాశమైనా, దాన్ని ఉపయోగించుకోవడానికి నేను జంకాను.

ఒకామె, "ఇంకా నువ్వు ఆశ చంపుకోనక్కర లేదమ్మా. వాళ్ళు బహుశః' అన్నారేగానీ ఖచ్చితంగా ఏమీ చెప్ప లేదుగా!" అన్నది.

తక్కిన వారి అర్థం లేని వేదాంతాలకన్నా ఈమె ధోరణి నాకు నచ్చింది. ఆ ధోరణి ప్రోత్సాహించే ఉద్దేశంతో నేను వెంటనే, "అవును, రంగమ్మా. నీ కొడుకు చనిపోయాడని ప్రభుత్వం వాళ్ళకి నిస్సందేహంగా తెలియదు. అతను నిక్షేపంగా బ్రతికి ఉండి ఎక్కడో తప్పిపోయి ఉండచ్చు. కొన్నాళ్ళకు అతను తిరిగి కనిపిస్తే, మళ్ళీ ఆ ప్రభుత్వం వాళ్ళే నీకు, 'పొరపాటైంది, క్షమించండి,' అంటూ టెలిగ్రాం పంపిస్తారు," అన్నాను.

ఆ మాటలు ఏ దుర్ముహూర్తం లో అన్నానో, నాకేదో వాక్శుద్ధి ఉన్నట్టు సరిగ్గా అప్పుడే పోస్ట్ మాన్ వచ్చి రంగమ్మకి ఒక ఉత్తరం ఇచ్చి వెళ్ళిపోయాడు. అది వెంటనే నా చేతికొచ్చేసింది. సూచనలకూ, పాఠాలకూ ఇది సమయం కాదనుకుని, ఆలస్యం చేయకుండా ఉత్తరం చదవసాగాను. ఆ క్షణంలో నాస్తికుడినైన నాక్కూడా 'విధి విలాసం' అని మొట్టమొదటి సారిగా అనిపించింది.

అది రాజు తన తల్లికి వ్రాసిన ఉత్తరం. తనకు సెలవు దొరికిందనీ, ఇంకొక రెండు రోజులలో ఇంటికి వస్తాననీ దాని సారాంశం. ఆ ఉత్తరం సగం చదివేటప్పటికి నా మనోధైర్యం సడలిపోయి నేను చదవడం మానేశాను. కాని చిత్రంగా, నన్నింతగా క్రుంగదీసిన ఆ ఉత్తరమే రంగమ్మని ఎంతో ఉత్సాహ పరిచింది. నేను ఆగిపోవడం చూసి, "ఆగారేం? చదవండి, చదవండి," అని ప్రోద్బలించింది. ఆమె మాట కాదనలేక దాన్ని చదవడం పూర్తిచేసి, హృదయభారంతో మాట్లాడలేక నిశ్శబ్దంగా ఊరుకున్నాను. రంగమ్మ మాత్రం ఊరుకోలేదు.

"చూసారా? చూసారా? మీకెంత తెలుసు! మీరెంత తెలివైనవారు!" అంటూ ఆనందభాష్పాలు కార్చడం మొదలు పెట్టింది.

"ఏమిటి? ఏమైంది? ఇప్పుడు ఎందులో నా తెలివితేటలు కనిపించాయి నీకు?" అనడిగాను విస్తుబోయి. నిజం చెప్పాలంటే, రంగమ్మ నన్ను చూసి ఎప్పుడూ తనలో తను నవ్వుకుంటుందని నా అనుమానం. అలాంటిది ఇప్పుడు ఇలా సాక్ష్యుల ఎదుట నన్నింతగా పొగిడేస్తుంటే నాకు ఆశ్చర్యం కాదా మరి?

"నేనుట్టి పిచ్చిదాన్ని, బాబూ. అచ్చు మీరు చెప్పినట్టే అయింది. ఆ వెర్రివాళ్ళు పొరపాటున నాకు కబురు పంపించారు. ఇప్పుడు రాజు వాళ్ళకి దొరికాడు. వెంటనే వాడిని నా దగ్గరికి రానిస్తున్నారు. మా నాయనే! మా తండ్రే!" అంటూ మురిసిపోవడం మొదలు పెట్టింది. ఆమె స్నేహితులు వెంటనే ఆమె అదృష్టానికి ఆమెను అభినందించడం మొదలుపెట్టారు.

"దీంతో నా వెర్రితనం నాకు తెలిసివచ్చింది. మీరు చెప్పినట్టు ఇకనుంచి చదువు నేర్చుకుంటాను. అప్పుడు నాకూ మంచీ, చెడూ తెలిసి వస్తుంది," అన్నది రంగమ్మ.

అది నిజానికన్నదో, వేళాకోళాని కన్నదో నాకు తెలియదు. అలాంటి మార్పు కోసం నేను చాలా రోజులనుంచీ ఎదురు చూస్తున్నా, ఆ క్షణంలో నా విజయం నాకేమీ సంతోషాన్నీయలేదు. అప్పుడు నేను చేయాల్సిన పని నన్నింకా కృంగదీసింది.

"రంగమ్మా! ఒక్క క్షణం నా మాట విను. నువ్వనుకుంటున్నదేదీ నిజం కాదు. ఈ ఉత్తరం నీ కొడుకు నాలుగు రోజుల క్రింతం వ్రాశాడు. ఇది వ్రాసిన తర్వాతే అతను చనిపోయాడని అనుకోవడం జరిగింది. అనవసరంగా ఆశలు పెంచుకోకు. ఈ ఉత్తరం వల్ల రాజు బ్రతికి ఉన్నాడని మనం అనుకునేందుకు కారణమేమీ లేదు," అని నచ్చచెప్పడానికి ప్రయత్నించాను.

"సరి సర్లెండి. నాలుగు రోజుల క్రిందటిదైతే ఇవాళెందుకు వస్తుంది? వాడు మళ్ళీ తిరిగి వచ్చాకే రాశాడు. కాదనేందుకు మీకు నోరెలా వచ్చింది?" అని నా మీద విరుచుకు పడింది. మగిలిన ముగ్గురూ కూడా ఆమెని ఏకగ్రీవంగా సమర్థించారు.

నాకు మతి పోయింది. టెలిగ్రాముకీ, ఉత్తరానికీ కూడా తేడా తెలియదా వీళ్ళకు? ఇంతకు ముందెప్పుడూ టెలిగ్రాములు రాలేదూ? పిచ్చి ప్రశ్న! రంగమ్మ కొడుకు సైన్యంలో చేరేదాకా వాళ్ళలో చాలా మందికి టెలిగ్రాముల మాట దేముడెరుగు, ఉత్తరాలు కూడా ఎప్పుడూ రాలేదు. ఇంకాస్సేపు వాళ్ళతో వ్యర్థంగా వాదించి, వాళ్ళు తిట్టిన తిట్లన్నీ పడి, రంగమ్మ నా నెత్తిమీద పోసిన దుమ్మంతా దులుపుకొని, ఇంటికి వచ్చాను.

రంగమ్మ గురించి ఆలోచించిన కొద్దీ నా బాధ ఎక్కువ కాసాగింది. కేవలం తన అజ్ఞానం వల్ల ఆమె, పాపం, విపరీతమైన ఆశాభగం పొందబోతోంది. అసలు కన్న కొడుకుని కోల్పోవడమే దారుణమైతే, ఆ పోయినవాడు

ఎప్పటికప్పుడే వచ్చేస్తాడని ఎదురుచూడడం ఇంకా ఎంత నరకం! ఇలాంటి పరిస్థితిలో రంగమ్మలాంటి అమాయకురాలిని తన అజ్ఞానంలోనే పడి కొట్టుమిట్టాలాడమని, కూలిపోతాయని తెలిసీ ఆమెని గాలిమేడలు కట్టుకోనివ్వడం క్రూరం కాదా? నేను ఏమీ చేయకుండా చూస్తూ ఊరుకుంటే నా ధర్మాన్ని విస్మరించిన వాడినౌతాను.

ఇలా నేను చాలా సేపు తీవ్రంగా ఆలోచించిన తరువాత నా కర్తవ్యం ఏమిటో నిర్ణయించుకున్నాను. రాజు చనిపోయాడనీ, సందేహం ఏమీ లేదనీ, ప్రభుత్వం వాళ్ళు ఇప్పుడు ఇంకొక టెలిగ్రాం పంపితే తప్ప రంగమ్మకు నమ్మకం కుదరదు. తప్పే అయినా, ఆ భారం నామీద వేసుకుని, నేనే అలాంటి టెలిగ్రాము పంపడం తప్ప వేరే మార్గం లేదు.

అయితే ఈ నిర్ణయాన్ని వెంటనే ఆచరణలో పెట్టే అవకాశం మాత్రమే లేకపోయింది. నేను ఆడబోతున్న ఈ నాటకం వాస్తవికంగా ఉండాలంటే కనీసం పక్క ఊరి నుంచైనా నేను టెలిగ్రాం పంపాలి. వెంటనే వెళ్ళే వ్యవధి నాకు లేకపోయింది. మర్నాడు పొద్దున్నే పక్క ఊరికి వెళ్ళి, అక్కడి పోస్ట్ మేస్టారుకి పరిస్థితి ఏమిటో పూర్తిగా వివరించి, నాక్కావలసిన విధంగా రంగమ్మకు టెలిగ్రాముని పంపాను. నేను మళ్ళీ తిరిగివచ్చే లోపలే అది రంగమ్మకు అందింది. అదే నా కోరిక కూడా. ఈ వార్త నా నోట నుంచి కాకుండా ఇంకొకరి ద్వారా వింటే ఆమెకు ఎక్కువ నమ్మకం కలుగుతుందని నేనూహించాను.

నేను ఇంటికి తిరిగి వచ్చేటప్పటికి రంగమ్మ మళ్ళీ శోకావేశంలో ఉంది. ఆమెని ఎక్కువ ఇబ్బంది పెట్టకుండా జరగాల్సిన తంతులన్నీ నేనే జరిపించేశాను.

***

ఇవన్నీ జరిగిన ఒక పది రోజులకు, మంచి ఒడ్డూ, పొడుగూ, గడ్డం, మీసం, ఉన్న ఒక యువకుడు తెల్లవారు ఝామునే వచ్చి రంగమ్మ ఇంటి తలుపు తట్టాడు. ఆమె తలుపు తీసి చూసి కెవ్వుమంది.

"ఎందుకమ్మా అలా అరుస్తావు?" అని ఆ యువకుడు అడిగాడు.

"దయ్యం! దయ్యం!" అని రంగమ్మ కేకలు పెట్టడం మొదలు పెట్టింది.

"నీకేమైనా మతి పోయిందా? నేను గాయపడ్డప్పుడు తప్పిపోయాననీ, అందుకని ఇంటికి రావడం ఆలస్యమవుతుందనీ నీకు కబురందలేదూ? తంతి పంపించారే!"

"దాని వెంటనే నువ్వు పోయావనీ, సందేహం లేదనీ, మళ్ళీ కబురు పంపారుగా! నువ్వు బతికుంటే నీకు శాంతులెలా చేశాం?" అని రంగమ్మ ధడాల్న అతని ముఖంలో తలుపు వేసేసింది.

"ఎవడే ఆ తంతి పంపినవాడూ? వాడి అంతు చూస్తాను!" అని పళ్ళు కొరుకుతూ ఆ యువకుడు ఊరిమీద పడ్డాడు.

అప్పటినుంచీ నన్ను పట్టిన ఆ దయ్యాన్ని వదిలించుకునేందుకు నేను అప్పుడున్న చోటులో ఇప్పుడుండకుండా ఊర్లు తిరుగుతున్నాను. ఉంటాను. ఇంక నేను వెళ్ళాలి.

***

(ఈ కథ మొట్ట మొదట 1973 లో న్యూ జెర్సీ తెలుగు సంఘం వాళ్ళ పత్రిక "తెలుగు జ్యోతి" లో ప్రచురింపబడింది. తర్వాత Vanguri Foundation of America వారి తొలి ప్రచురణ, అమెరికా తెలుగు కథానిక 1, ఇండియా లోని Prism Books Private వారు ప్రచురించిన "నూరేళ్ళ పంట" (సంకలన కర్త డా. భార్గవీ రావు) అనే కథా సంకలనాలలో పునర్ముద్రింపబడింది.)

# Diaspora

ఇక్కడికొచ్చేముందు
ఎక్కడికెళ్తున్నావు అబ్బాయి ?
పైనింటాయన ఆరా ?
అమెరికా పైనుంటుందని నోరు జారా
ఏనాడూ వినలేదే మరి
వెళ్లొచ్చి చెబుతానులే అని
లేసొచ్చేసా కెనడాకు

ఇక్కడ రోజంతా
హాకీ పలకరింపులు
కాఫీ చప్పరింపులు
మొహం మొత్తిన
మేపిల్ ఆకులు
ఆపిల్ పండ్లు
ఫోజుకొట్టినా, మోజుపడినా
చలిలేని ఓ నాలుగైదు నెలలే

ఊరుకుంటానా
మంచులోదిగిన నాలుగైదు
మంచి ఫోటోలు మందికి పంపా
రానని మొరాయించినవారికి
డాలర్ నోటుపై రాణిని చూపా
సరాసరి ఈనేలపైకి లాగేసా

పప్పులూ పచ్చళ్ళతో పాటు
పండగలూ పద్ధతులూ తెప్పించా
అదనంగా కాస్త చాదస్తం కూడా
వరుస తడబడినా
వెనువెంటనే గుడీ బడీ కూడా
వాటితోపాటే ఇంకాస్త హడావిడీ

మొన్న
 నీది వైజాగు నాది వరంగల్లు
నేడు
 ఎల్లెర్సీ లో మా ఇల్లు
 వచ్చేముందు ఓ రింగువ్వుచాలు

నిరంతర వారాంతపు వేడుకలు
పిమ్మట సోమవారపు ఆపుసోపాలు
పేరుకున్న మంచు - పెద్ద బేజారు
అంగట్లో గోంగూరోస్తే - అంతే హుషారు

నన్ను నేను ఎంతసేపని గిల్లుకోను
తప్పట్లు కొట్టడానికైనా
తప్పక తిట్టడానికైనా
పడితే పట్టుకోవడానికైనా
ఓ నలుగురులేనిదే
నిద్రెలావస్తుంది మీకైనా నాకైనా

మురళీబాబు

# కథ పేరు: సూట్‌కేస్ మాయాజాలం

రచన: జ్యోతి అయ్యలసోమయాజుల



లలిత అమెరికాలో software ఉద్యోగం చేస్తోంది. తను ప్రేమించి పెళ్ళి చేసుకున్న ప్రహాస్ తో ఇద్దరి పిల్లలతో చక్కటి సంసార జీవితాన్ని గడుపుతోంది .

ప్రతీ సంవత్సరము పిల్లల వేసవి సెలవుల లో ఇండియాకి వెళ్ళి తన అత్తమామలతోను, తల్లితండ్రులతో ను గడపడం కోసం సంవత్సరమంతా ఎదురు చూస్తుంది. అదే కాకుండా, పిల్లలు grandparents తో గడిపే సమయం ఎంతో విలువైనదని, తను తన అమ్మమ్మ, తాతయ్య లతో గడిపిన క్షణాలు గురించి తాను ఎప్పుడూ తలుచుకుంటూ , తన పిల్లలకి కూడా అదే అనుభవం ఇవ్వాలని కోరుకునేది.

తాను ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. india కి కావలసిన షాపింగ్ అంతా ముందుగానే చేసుకొంది. పిల్లల తో వెళుతోంది కాబట్టి కొద్దిగా ముందుగానే airport కి వెళ్ళడం మంచిదని ప్రహాస్ అనడం తో కొద్దిగా ముందుగానే airport కి చేరుకున్నారు. పిల్లల తో వాళ్ళ grandparents తో ఎలా మలచుకోవాలో వారికి ఏ రకం గా సహాయ పడాలో చెప్పుకుంటూ వచ్చింది.

ఈ లోపు security కి బయలుదేరుతూ, పిల్లలు ఇద్దరూ నాన్నకి hug ఇచ్చి సెక్యూరిటీ లైన్ లోకి వెళ్ళిపోయారు. Airport వాళ్ళు తమపని తాముచేసుకున్నారు,  నెమ్మదిగా flight లో కూర్చున్నారు. flight నెమ్మదిగా takeoff అయ్యింది. పిల్లలు మెల్లగా నిద్రలోకి జారుకున్నారు. lunch ఓ , dinner ఓ తెలియకుండా, flight వాడు పెట్టిన భోజనం తిని చివరికి hyderabad లో land అయ్యారు.

మొత్తానికి baggage gate announce చేయటం తో , gate దగ్గర కి వచ్చి లలిత bags ని ట్రాక్ చేసుకుంటోంది. చూడబోతే, అన్ని bag లు ఒకే రకం గ ఉండడం తో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని bag లని తీసుకుంది. ఇంక ఒక్క bag  వస్తే సరిపోతుంది. ఈ లోగా చిన్నవాడికి ఆకలి , నిద్ర లంగించడం తో తిక్క మొదలు పెట్టాడు. పెద్దవాడు కొద్దిగా ఓపిక తో చివరి bag ని troli కి ఎక్కించాడు.

security ముగించుకుని, బయటకు వచ్చేసరికి తన బలగాన్ని చూసుకొని కళ్ళు చెమర్చాయి. ఆనందం గా తల్లి తండ్రులని గట్టిగా hug చేసుకుంది. క్షేమ సమాచారాలు మాట్లాడుకుంటూ, car లో ఇంటికి ఎప్పుడు వచ్చేశారో  తెలియకుండానే ఇల్లు చేరారు.

ఇంటికి వస్తూనే, కొంత fresh up అయ్యి తను తెచ్చిన సరంజామా అంతా అమ్మా , నాన్నలకి చూపించడానికి తన suitcase లు open చేసి చూపించసాగింది. పిల్లల కన్నా ఆతృతగా  5 suite case లు open చేసి  అమ్మ కి నాన్న కి తెచ్చిన వన్నీ చూపించింది. 6వ suite case open చేస్తూనే నిర్ఘాంతపోయి, ఆ ముఖంలో చిరునవ్వు ఒక్కసారి మాయమైపోయింది.

తీరా చూస్తే , ఆ suitcase తనది కాదు. పైగా దానిలో చాలా personal photos మాత్రమే ఉన్నాయి. ఒక జత ఆడ , మగ మనిషి బట్టలు ఉన్నాయి. ఒక envelope లో, కత్తిపోటు తో కూడిన పిక్ లు, ఒక తుపాకీ కనిపించాయి. ఒక్కసారి గుండె జారినంత పని అయింది. ఇంకా దానిలో చూడకూడదు అనుకుంటూనే , ఇంకో corner లో ఏదో తెల్లరంగులో ఒక ziplop bag కనిపించింది. గబాలున suitcase ని ఒక్క తోపు తోసేసింది. కొద్దిగా సమయం తీసుకొని, కుదుట పడ్డాక, suitecase తనది కాదు అని తెలుసు, కానీ ఎవరిదో తెలుసుకోవాలి కదా! అప్పుడు నెమ్మదిగా లలిత బుర్ర solution వైపు ఆలోచించసాగింది. అప్పుడు suitcase మీద ఎక్కడైనా address కనిపిస్తుందేమో అని వెదికింది, ఎక్కడా కనిపించకపోవడం తో లలితకి ఏమి చేయాలో తోచలేదు కదా కళ్ళు తిరిగినంత పని అయ్యింది.

అసలు ఈ suitcase తనకి ఎలా వచ్చిందో, airport వాళ్ళకి report చెయ్యాలో police వాళ్ళకి report చెయ్యాలో ఇలా ఎన్నెన్నో questions తన బుర్రలో మెలగ సాగాయి. తను ఇండియా వచ్చిన ఆనందం అంతా ఒక్కసారి ఆ suitcase తో మటుమాయం అయిపోయింది.

ఈ లోపు తన ఫోన్ కి చాలా blank calls రావడం మొదలుపెట్టాయి. ఎప్పుడు తెల్లవారుతుందా? ఎవరికొకరికి రిపోర్ట్ చేస్తేనే కానీ తన మనసు కుదుట పడదు. ఈలోపు, అమ్మ, నాన్న , ప్రహాస్ తనకి ధైర్యం చెప్తూనే ఉన్నారు. కానీ, తను మాత్రం ఈ లోకం లో లేదు. మనసు అనేక విధాలు గా పోతోంది.

ఆ రాత్రే , airport వాళ్ళకి call చేసింది. వాళ్ళు అనవసరమైన details అన్నీ తీసుకున్నారు కానీ , solution చెప్పలేదు. police వాళ్ళకి complaint చేస్తే ఇది చాలా పెద్ద కేసు అవుతుందేమో , చక్కగా 10 రోజులు ఫ్యామిలీ తో spend చేద్దామని వస్తే , తనమీద క్రిమినల్ కేసు book అవుతుందనే భయం తో police దాకా వెళ్ళే ప్రయత్నం చేయలేదు.

కాలం గడుస్తూనే ఉంది. 1 week అయిపోయింది తాను ఇండియా వచ్చి, కానీ airport నుంచి ఎటువంటి update లేదు. airport కి వెళ్ళినా వారు ఈ dept. వాళ్ళు , మాకు సంబంధం లేదు అని ఇంకో officer , అక్కడ నుంచి ఇంకో officer కి transfer చేస్తున్నారే కానీ ఉపయోగం లేకపోయింది. వాళ్ళ routine dialogue తో ఎటువంటి update వచ్చిన మీకు చెప్తాము అని యధావిధి గా airport వాళ్ళు చెప్తూనే ఉన్నారు.

10 రోజులు గడిచాయి. తనకి blank calls రావడం మానలేదు. చివరిగా airport baggage services నుంచి call వచ్చి, ఎవరో తమ suitcase miss అయినట్లు complaint చేశారని, వారు ఇచ్చిన details ప్రకారం, తన దగ్గర ఉన్న suitcase లాగే ఉందని call రావడం తో ఉన్నపళంగా లలిత నాన్న సహాయం తో car తీసుకొని, airport కి వెళ్ళింది.

అక్కడ air india  కౌంటర్ దగ్గర ఎవరో wait చేస్తున్నట్లు కనిపించింది. పరుగు పరుగు న లలిత counter చేరడం తో , యధావిధిగా counter clerk details తీసుకొని లలిత suitcase ని వారికి అప్పగించారు. భయం భయం గా తన దగ్గర ఉన్న suitcase ని అప్పగిస్తూ, sorry ఇది మా దగ్గరకు వచ్చేసింది అని చెప్పింది. దానికి ఆ ఎదుటి వ్యక్తి , madam భయపడినట్లు ఉన్నారు. మేము ఒక చిన్న short film చేస్తున్నాము దానికి సంబంధించిన pics , documents , నకిలీ తుపాకీ దానిలో ఉన్నాయని దానికి సంబంధించిన proofs చూపించేసరికి  లలిత గట్టిగా ఊపిరి పీల్చుకుంది. వాళ్ళ shooting ఆగి పోవడం తో వాళ్ళు ఆ పనిలో నిమగ్న మయ్యి, వాళ్ళు ఈ suitcase గురించే మర్చిపోయినట్లు చావు కబురు చల్లగా చెప్పారు. ఏది ఏమైనా, లలిత కి మళ్ళీ మరుజన్మ లా అనిపించి,  తన suitcase తను తీసుకుని తిరుగు ప్రయాణం కట్టింది. మళ్ళీ car లో కి ఎక్కే సరికి, మళ్ళీ blank call వచ్చింది. ఎత్తేసరికి, మాది coding కంపెనీ, మీ అబ్బాయిని classes పంపుతారా ? అంటూ అడుగుతూ call cut అయిపోయింది.  తన కి ముందర వచ్చిన calls చూసుకుంటే , అన్ని ఈ number నుంచి వచ్చినట్లే కనిపిస్తున్నాయి. అక్కడ తో ఊపిరి పీల్చుకొని ఈ calls అన్ని యాదృచ్చికం గా వచ్చిన  marketing calls అని, తనని kidnap చేయడానికి వచ్చిన కాల్స్ కాదని release అయ్యి, తన మనసులో భారం తగ్గి చిన్నగా తన ముఖం లో మళ్ళీ చిరునవ్వు వచ్చింది.

ఈ suitcase పుణ్యమా అని , 10 రోజులు గడిచిపోయింది. మిగిలింది ఇంకొక్క వారం. ఇట్టే గడిచిపోతుంది అనుకుంటూ మిగిలిన సమయాన్ని అత్తమామల దగ్గర పెద్ద gathering పెట్టుకుని మిగిలిన వారం మళ్ళీ సంవత్సరం వరకు గుర్తు ఉండేటట్లు events పెట్టుకొని, మిగిలిన 1 వారం గడిపేసింది.

మళ్ళీ తిరుగు ప్రయాణానికి date రానే వచ్చింది. ఈ సారి suitcase లు అన్ని జాగ్రత్త గా చూసుకొని తీసుకోవాలని గట్టి పాఠం నేర్చుకొని, suitcase కి బండ గుర్తులు పెట్టి మళ్ళీ అమెరికా కి తిరుగు ప్రయాణం కట్టింది.

## పుస్తకం

రాతిగుహలో ఓ రేతిరి
నన్నెవరో నిద్దురలేపిరి
ఉలిక్కిపడి చూసాను
ఉలితో తనను

తాటాకు గుడిసెలోనే
ఆటాపాటా
ఎండకు ఎండినా
ముందుకే నడిచినా
సిరావానలో తడుస్తూ
పడవేసుకొని పయనించా

ఖచ్చితంగా చెప్పగలను
అచ్చొచ్చిన కాలమిదని
నచ్చిమెచ్చినదెందరో
నెత్తినెత్తుకున్నదెందరో
ఉచ్ఛస్థితిని కాంచాను
పచ్చని ప్రపంచంలో

తెరలమరల్లోకి తొంగిచూసాను
మరలా వచ్చే వీలు చిక్కక
అక్కడే అమరిపోయాను
మునుపటి స్పర్శలేదు కానీ
ఇంకా స్పృహలోనే ఉన్నాను

మురళి బాబు

ఇంట్లో ఏంచేయాలో తెలియక నేను ఇంకా మణికంఠ కలిసి గోదావరి గట్టుకు వెళ్దాం అని అనుకున్నాం. వాడి సైకిల్ వేస్కొని ఇద్దరం మాట్లాడుకుంటూ గట్టు దెగ్గరకు చేరేసరికి రాత్రి అయ్యింది.

రాత్రి 8:30 కావడం తో జనాలు మెల్లగా ఇంటికి వెళ్తున్నారు. అప్పుడే మా మణి గాడు.

"ఒరేయ్ ఆకలి గా ఉంది ఏమైనా తిందాం రా,  డబ్బులు ఏమైనా తెచ్చావా?"  అని అడిగాడు.

జేబులో వెతికితే 5 రూపాయలు దొరికాయి, సరే పదరా అని, కోటి లింగాల రేవు దెగ్గర పిడత కింద పప్పు తీస్కుని మళ్ళీ గట్టు దెగ్గరికి ఒచ్చి కూర్చున్నాం.

నది వేగంగా ప్రవహించడం తో చల్లటి గాలి వేస్తోంది. ఆ గాలికి హాయిగా ఇద్దరం గట్టు మెట్ల మీద తల పెట్టకొని ఆ చల్లదనాన్ని ఆస్వాదిస్తూ అలా ఒక చిన్న కునుకు తీసాము.

ఒక్కసారిగా ఉల్లక్కి పడి లేచి చూసేసరికి గట్టు మొత్తం చీకటి అయిపోయింది, జనాల ఎవర్రు లేరు.

"ఓరి బాబు మణి లేవరా, ఎవరు లేరు ఇంటికి పోదాం" అని లేపాను.

వాడు నిద్ర లో "బామ్మా కాసేపు ఉండు, మెల్లగా లేస్తా లేపే " అని కలవారిస్తున్నాడు.

"ఇంత లో అంత మత్తు నిద్ర ఏమిటి రా" అని వాడిని గట్టిగ కుదిపాను.

అప్పటికి వాడు లేచి, " అయ్యో చీకటి అయ్యింది, పద పద " అని అనడం తో పరుగులు తీసాం.

అలా మెట్లు ఎక్కుతుంటే, దూరంగా ఎవరిదో చితి కల్తోంది అన్నట్టు కనిపించింది.

మణి గాడు, "ఒరే రవి చూడు అక్కడ చితి లోంచి ఎవరో లేస్తునట్టు ఉంది రా " అన్నాడు.

నా గుండెలు జారిపోయాయి, ఇంక భయంతో అటు చూస్తే, అక్కడ నిజంగానే ఎవరో చితి మంట దెగ్గర నడుస్తున్నారా అని కనిపించింది. ఇంటికి వెళ్ళాలి అని అంటే ఆ వైపుగానే వెళ్ళాలి.

"మణిగా సినిమాకి వెళ్దాం రా అంటే వినలేదు, చూడు ఇప్పడు ఈ దెయ్యాల గట్టు కి తెచ్చావ్" అన్నాను. వాడు భయపడుతూ " ఇంక ఎప్పుడు ఇటు రావద్దు రా" అని అన్నాడు. ఇద్దరం భయపడుతూ అక్కడ ఒక చెట్టు పక్కన సైకిల్ పెట్టి ఆగాము.

ఈ సారి మళ్ళీ చూస్తే రెండో మూడో దెయ్యాల లాగా అక్కడ కనిపించాయి.

"ఒరేయ్ రవీ, దెయ్యాల కుటుంబం ఏమో రా, మనల్ని కూడా ఒండుకొని తినేస్తాయి" అని ఏడవటం మొదలు పెట్టాడు.

ఇద్దరం ఆంజనేయ దండకం చదువుతూ మళ్ళీ ఆ చితి వైపుకు చూసాము, ఈ సారి ఎవరో ఆ నిప్పులన్నీ తోసేస్తూ ఆ మంటల దెగ్గర తెల్ల ముసుగుతో కనిపించారు. ఇంక మా మణి గాడు గజ గజ ఒణికిపోయి, " దెయ్యం దెయ్యం " అని గట్టి గట్టిగా అరిచాడు. నేను వాడితో కలిసి అరవడం మొదలుపెట్టాను. మా అరుపులకి అక్కడ ఉన్న రేవు గార్డ్ విజిల్ వేసుకుంటూ వచ్చాడు.

"ఎరా వెధవల్లారా అర్ధరాత్రి ఇక్కడ ఏంచేస్తున్నారు?" అని అడిగాడు. మేము ఆయనకి జరిగింది చెప్పాము. అయన కర్ర తీసుకొని ఆ చితి వైపుకు వెళ్లి చూసారు, నిజంగానే అక్కడ అంత చిందర వందర గా ఉంది. ఆయన నవ్వుకుంటూ మా వైపు ఒచ్చాడు.

"మీ దెయ్యం ఎవరో అర్థమైంది, నేను ఆ దెయ్యాన్ని చాలా సార్లు చూసాను " అని అన్నాడు

మా ఇద్దరకి ఒళ్ళు జల్దరించింది.

"ఏ బంధువులు లేని అనాధలను ఇక్కడ దహన సంస్కారాలు చేస్తూ ఉంటారు, వారిని చూడటానికి ఎవరు రారు కాబట్టి, ఆ కట్టెల ఇచ్చే పిల్లలు, ఇలాంటి దహనం అయ్యాక రాత్రుళ్ళు ఒచ్చి ఏ బంగారు పన్ను కానీ బంగారు వంగరం కానీ దొరుకుతుందా అని ఇలాంటి పనులు చేస్తూ ఉంటారు, మీ అరుపులకి పారిపోయారు"

నేను సూపరిండెంట్ గారికి చెప్పి ఒక గేటు పెట్టిస్తా అని చెప్పి మాకు ధైర్యం చెప్పారు. ఇంకెప్పుడు రాత్రుళ్ళు ఇటు వైపుకి రావద్దు అని మందలించారు.

మేము ఇద్దరం మళ్ళీ ఆ గట్టు వైపుకి పొద్దున్న కూడా రామండీ అని అక్కడ నుంచి పారిపోయాము.

- Satya Aditya Chebolu

# మానవ సంబంధాలపై కృత్రిమ మేధస్సు ప్రభావము

అది 2045 సంవత్సరము. మాధవికి  పొద్దున్నే ఒక్కసారిగా గా ఉలిక్కిపడి మెలుకువ వచ్చింది అలెక్స అరుపులకి  "మాధవి, లే లే , సమయము 7:00 గంటలు కావస్తోంది. మీకు 9 గంటలకు మీ బోర్డు అఫ్ డైరెక్టర్స్ తో సమావేశము ఉంది కదా. మీకు రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదు. నన్ను క్షమించాలి లేపినందుకు." అని అది ఒకటే కూస్తోంది . వెంటనే దాని నెత్తిమీద ఒకటి కొట్టి ,మెల్లిగా సౌచాలయం వేపు అడుగులు వేసింది వయసు తో పాటు వచ్చిన కాలి నెప్పులతో. తాను కాలకృత్యాలు తీర్చుకొని స్నానం చేసి సోని అప్పటికే సిద్ధము గా పెట్టిన ఆఫీస్ డ్రెస్ వేసుకొని కిందకి దిగింది. అప్పటికే ఆమె భర్త ఆనంద్ సోని చేసిన అల్పాహారం తిని ఆఫీస్ కి వెళ్ళడానికి సిద్ధమవుతున్నాడు. మాధవి ని చూసి "హలో మాధవి డియర్! ఎలా ఉంది నీకు ఈ రోజు. నిద్ర బాగా పట్టిందా. బ్లడ్ ప్రెషర్ ని చెక్ చేసుకో. ఒకే, మరి నా ఆఫీస్ కి వేళ అవుతోంది సాయంకాలము మాట్లాడుకుందాము" అని చెప్పి తన దగ్గర కీ గుత్తి లో ఎదో మీట నొక్కగానే గారేజ్ లొంచి టెస్లా డ్రైవర్ లేని కారు బయలుదేరడానికి సిద్ధము గా ఉంది. ఆనంద్ జి కి మోకాలు నిప్పులు ఉండడము తో ఈ కారు తీసుకున్నాక చాలా సౌకర్యము గా ఉంది ఎలోన్ మస్క్ పుణ్యమా అని.

ఇంతలో సోని మాధవి దగ్గరికి వచ్చింది.సోని ఎవరో కాదండి కృత్రిమ మేధస్సు ద్వారా నిర్మిచబడిన రోబో పని మనిషి. ఇద్దరు పెద్దవాళ్లయ్యాక పిల్లర్ గ్రహాంతర వాసానికి వెళ్ళాక సహాయము కోసం ఈ రోబో ని ఇటీవలే తీసుకున్నారు. చేదోడు వద్దోడు గా ఉంటుందని. డైనింగ్ టేబులు మీద అల్పాహారాన్ని సిద్ధము చేస్తూ ఇలా మాట్లాడింది మాధవితో "హలో మాధవి, ఎలా ఉన్నారు ఈ రోజు. ఇదిగో మీ రక్త పోతూ బిళ్ళ , అల్పాహారం అయ్యాక వేసుకోండి. అన్నట్లు, మీ రక్త పోతూ చెక్ చేస్తాను అంది తన దగ్గర ఒక స్విచ్ నొక్కగానే బీపీ యంత్రము సిద్ధము గా బయటకి వచ్చింది. స్కాన్ చేసి బీపీ బాగా ఎక్కువ అయ్యింది. అందుకే ఈ  రోజు మీ డైట్ లో ఇవి చేశాను " హెర్బల్ తేనీరు, ఓట్స్ మీల్ , ఫ్రూట్ బౌల్". మధ్యాహ్నా నికి "కొర్రల కిచిడి , పెరుగు, రాత్రికి "రెండు పులకాలు , కప్పు కూర " అని ఏమాత్రము భావ ప్రకటన లేకుండా చెప్పింది. మాధవి ఒక సారి దీర్ఘం గా శ్వాస పీల్చి "కడుపు నిండా ఇష్టమైనవి తినడానికి కూడా లేదు ఈ సోని వచ్చాక అని మనసులో అనుకుని తినడానికి ప్రయత్నించింది.

ఇంతలో ఎదురుగా గోడ మీద అమర్చిన పెద్ద స్క్రీన్ లో ఆకాష్ "హలో అమ్మ , ఎలా ఉన్నారు. మీ ఆరోగ్యము ఎలా ఉంది " అని ఒక్క అడుగు వేసేటప్పటికీ బెడ్ రూమ్ ల లోంచి వంట గది లోకి వచ్చి పడ్డాడు ఒక్క సారి గా సంభ్రమాశ్చర్యాలతో అటు చూసింది. ఆకాష్ వల్ల మాధవి ఆనంద్ ల మొదటి బిడ్డ. ఈ మధ్య నే అంగారక గ్రహానికి ఎలోన్ మస్క్ కట్టిన కాలనీ ల లో ఉద్యోగము వచ్చి భార్యా పిల్లల్తో బదిలీ అయ్యాడు. "అమ్మ, కంగారు పడకు! అంగారక గ్రహము లో భూమాయాకర్షణ శక్తి భూగోళం కన్నా 38% మాత్రమే ఉంటుంది. అందుచేత ఇక్కడ 100 కేజీల బరువు ఉన్న మనిషి 38 కేజీలు మాత్రమే ఉంటారు. అందుచేత, తేలిక గా ఎక్కువ దూరము వెళ్లగలుగుతారు గాలిలో ఎగురుతూ" అని ఇంకా అంగారక గ్రహము లో వాళ్ళ జీవన శైలి గురించి చెప్పుకుంటూ వచ్చాడు. ఇంతలో ఆఫీస్ వేళ అవుతుంటే పెద్ద వ్యోమ గాములు వేసుకొనే కోటు వేసుకొని, ప్రాణ వాయువు ట్యాంక్ తగిలించుకొని బయలుదేరాడు బాయ్ చెప్తూ అమ్మకి".

మాధవి మాది లో ఏవేవో ఆలోచనలు పరి పరి విధాలా ముసిరాయి. తన చిన్నప్పటి పల్లెటూరి రోజులు, ఆ ఆప్యాయతలు అన్ని తలచుకొని ఒక నిట్టూర్పు విడుస్తూ ఎదో తిన్నానని అనిపించి తాను కూడా ఆఫీస్ కి బయలు దేరింది సోనికి ఆదేశాలు చెప్పి.
అదండీ మాధవి సుభోదయము 2045 లో నా ఊహ లో.  కృత్రిమ మేధస్సు ఎంతో వేగము గా మన జీవితాలలోకి చోర బడి పోతోంది . దాని వలన కొన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ దాని వాళ్ళ కలిగే

ముప్పుఅది మానవ సంభంధాల పై చూపే ప్రభావము తలచుకొంటే కొంచెము దిగులు వేస్తోంది కూడా.సరదా గా నా ఊహ ప్రపంచం లో మెదిలిన కధ లాంటి ఈ చిన్న ప్రయతన్నాన్ని చదివి ఆనందిస్తారని ఆసిస్తూ

లక్ష్మి గోనెళ్ళ

# ఋతురాగం

- రాజు గాదిరాజు, ఎడ్మింటన్

ఆదివారం ఉదయం. ప్రకృతి కాంత స్నానమాడి తన తడి ఆరని సిగ విరబోసినట్టు చినుకులతో ఆ వర్ష కాలపు ఉదయం ముసిరి పోయి..మురిసి పోతున్నట్టు వుంది. ఆకాశ వీధిన మేఘదొంతరల సబ్బు నురగల మద్య జారిపోతానేమో అన్నట్టు సూరీడు నెమ్మదిగా తన రథాన్ని పోనిస్తున్నాడు. సమయం ఏడున్నర అయినా ఇంకా ఆ వాతావరణం- చలి దుప్పటి కప్పుకుని చీకటిని కళ్ళలో నింపుకుని మేలుకోవటం ఇష్టం లేనట్లు మగత నిదర లో జోగుతోంది.

ఆ ఇంటి కప్పుపై చినుకులు ఆ వర్షా కాలపు సుప్రభాత సంగీతానికి తాళం వేసినట్టు పడుతున్నాయి. కిటికీలోంచి చల్లటి గాలి, మట్టి సువాసనతో కలిసి గదిలోకి దూసుకొస్తోంది. మంచం మీద, ఒకరినొకరు అల్లుకుపోయి నిద్రపోతున్న ఆ జంటకు ఆ వర్షం ఓ లాలిపాటలా వినిపిస్తోంది.

"ఇంకా ఎంత సేపు నిద్రపోతావ్? తెల్లారింది కదా!" తను లేవకుండా ఆమెను పొదుముకుంటూనే నిద్ర లేపాలి అనే అతని ప్రయతనం ఒక విరోధాభాసం.

"అబ్బా... నీ నోరు ఒకటి అంటుంది.. చేతులు ఇంకోటి చేస్తున్నాయి.. ఏమి వినాలి.." ఆమె నిద్ర లో కలవరిస్తున్నట్టు అంది. అంటూనే ఇంకా దగ్గరగా జరిగింది. ఇప్పుడు ఆ మెత్తని దుప్పట్లో ఇంకొక ఇద్దరు సౌకర్యం గా పడుకునేంత చోటు వుంది.

"కాఫీ".. దాహం, అన్నంత ఆర్తి గా అడిగాడు.

ఆమె నవ్వింది. బయట వాకిట్లో ఒక గులాబీ మొగ్గ చినుకు ముత్యాల్ని విదిలించుకుంటూ తన పూరెక్కల్ని విప్పారించింది. ఆమె నవ్వుతూనే కను రెప్పల్ని కొద్దిగా తెరిచింది. ఆ నవ్వులో కొత్తగా ప్రేమలో పడిన అమ్మాయి సిగ్గు, సంతోషం కలగలిసి ఉన్నాయి. "అదేంటి, నువ్వు లేచి కాఫీ పెట్టి తీసుకొస్తేనే కదా నా రోజు మొదలయ్యేది!"

"ఈరోజు ప్రతి రోజు కాదు" అతను ఆమె నడుము చుట్టూ చేయి వేసి మరింత దగ్గరగా లాక్కున్నాడు.

"అబ్బో! అంత అదృష్టం నీకెక్కడిది?" ఆమె అతని ఛాతీపై తల ఆనించి, అతని గుండె చప్పుడు వింటూ కళ్ళు మూసుకుంది. "టప్.. టప్.. లబ్.. దబ్".. బయట కురుస్తున్న వర్షం, లోపల వారి హృదయాల లయ ఒక్కటైనట్టు అనిపించింది.

కొద్దిసేపటికి, ఇద్దరూ లేచారు. చిన్నపాటి వాదనలు, ఒకరిపై ఒకరు విసుర్లు, కానీ ప్రతి మాటలోనూ, ప్రతి చూపులోనూ అంతులేని ప్రేమ. ఆమె వంటగదిలో అడుగుపెట్టగానే, అతను వెనుక నుండి వచ్చి ఆమె నడుము చుట్టూ చేతులు వేసి, ఆమె మెడపై తన గడ్డం ఆనించాడు.

"ఏంటిది? వంట చేయనివ్వవా?" ఆమె నవ్వుతూ అంది.

"వంట పని నువ్వు చూడు, వంటి పని నేను చూస్తాను." అతను ఆమె జుట్టులోకి ముఖం దూర్చి గట్టిగా పీల్చాడు. ఆమె సిగ్గుపడి, అతని చేతులను విడిపించుకుని, "పొద్దున్నే ఈ అల్లరి ఏంటి?" అంది. "నీది విసుగు.. నాది వ్యామోహం!" అతను ఆమె చెవిలో గుసగుసలాడాడు.

రోజు గడిచింది. వర్షం తగ్గుముఖం పట్టింది. సాయంత్రం, వాళ్ళిద్దరూ వరండాలో కూర్చుని, తడిసిన మట్టి వాసనను ఆస్వాదిస్తూ, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్న చిన్న గొడవలు, వాటి వెనుక ఉన్న ప్రేమ, దైనందిన కష్టాలు, నిష్ఠూరాలు, వాటిని కలిసి ఎదుర్కొన్న ధైర్యం... అన్నీ వారి బంధాన్ని మరింత దృఢంగా చేశాయి. ఆమె అతని భుజంపై వాలి, అతని చేతిని తన చేతిలోకి తీసుకుని మెల్లగా నిమిరింది. అతని స్పర్శలో, ఆమెకు ఎప్పటికీ కొత్తదనం, భద్రత కనిపించాయి.

రాత్రి, భోజనం తర్వాత, ఇంటి నిశ్శబ్దం వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత ఘాడం గా మార్చింది. దీపాలు ఆర్పేసి, మంచంపై ఒకరినొకరు హత్తుకుని పడుకున్నారు. బయట చిరుజల్లులు, లోపల వారి గుసగుసలు. అతని వేళ్ళు ఆమె జుట్టులో మెల్లగా కదులుతున్నాయి. ఆమె అతని ఛాతీపై తలపెట్టి, అతని శ్వాసను తన శ్వాసలో కలుపుకుంది. వారి స్పర్శలో, వారి కళ్ళలో, వారి మాటల్లో... కొత్తగా ప్రేమలో పడిన లాంటి ఉద్వేగం, ఆరాటం. కాలం వారిపై ఎలాంటి ప్రభావం చూపలేదని ఆ క్షణం స్పష్టమైంది. ఆ రాత్రి, వారికి కేవలం వర్షం, వలపు మాత్రమే తోడు.

మరుసటి రోజు ఉదయం. ఇంకా తెల్లవారలేదు. ఇద్దరూ ఒకరినొకరు హత్తుకుని గాఢ నిద్రలో ఉన్నారు. అప్పుడే, ఫోన్ మోగింది. పదే పదే మోగుతుంటే, అతను విసుగ్గా చేయి చాచి ఫోన్ తీసుకున్నాడు.

"హలో... ఏంట్రా, పొద్దున్నే ఫోన్ చేశావ్? ఇంకా నిద్రపోతున్నాం కదా!"

"అదేంటి నాన్నా, ఇంకా నిద్రపోతున్నారా? ఈ రోజు మీకు 45 వ పెళ్లి రోజు కదా? పార్టీకి ఏర్పాట్లు చేయాలి కదా!" అవతలి వైపు నుండి వాట్సాప్ కాల్ స్పీకర్ లో అమెరికాలో ఉన్న వారి మధ్య వయసుక్కుడైన కొడుకు గొంతు వినిపించింది.

ఆ మాటలకు, ఇద్దరూ ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకున్నారు. వారి పెదవులపై చిరునవ్వు. అవును, వారికి 45 వ పెళ్లి రోజు. కానీ, వారి ప్రేమకు మాత్రం ఇంకా నిన్ననే పెళ్ళైనంత కొత్తదనం. కాలం వారిని వృద్ధులను చేసినా, వారి హృదయాలు మాత్రం ఇప్పటికీ యవ్వనంగా, ప్రేమతో నిండి ఉన్నాయి. కాలంలో ప్రవహించే ఋతువులు వారి జీవితానికి కొత్త శోభల్ని అలకంరించి వన్నె తెచ్చాయి తప్ప వార్ధక్య సంకెలలు బిగించలేదు. మానవ జీవితానికి ప్రకృతి అల్లిన- కలిమి లేముల, కష్ట సుఖాల జీవన హారానికి ఆలూమగల శృగారమే అంతఃసూత్రం, అనురాగమే ఋతురాగం.

“అన్నయ్య !!,  తలుపు తీయరా, త్వరగా తలుపు తీయరా” అంటూ కిరణ్ తలుపులు గట్టిగా బాదుతున్నాడు.

అప్పుడే నిద్ర లోకి జారుకుంటున్న మోహన్ ఆ పిలుపుకి ఏమైందో, ఏంటో అని హఠాత్తుగా లేచి తలుపు తీసాడు.

తలుపు తీసి చూసేసరికి, కిరణ్ చాలా కంగారుగా కనపడ్డాడు, ఒళ్ళంతా చెమటలతో తడిసి పోయింది. మోకాళ్ళకి, చేతులుకి నేల చెక్కుకు పోయి రక్తం కారుతున్నాయి. వాడికి ఒక గ్లాస్ మంచినీళ్లు ఇచ్చాడు మోహన్.

“ఏమైంది రా కిరణ్ ఆ ఒళ్ళంతా దెబ్బలు ఏంటి? ఈ అర్ధరాత్రి దాక ఎక్కడ తిరుగుతున్నావు? చూస్తే మొత్తం శరీరం అంతా నీరు కారిపోయిందా అన్నట్టు ఉన్నావు”

ఇంతలో తమ్ముడు, ఏమి సమాధానం ఇవ్వకుండా అన్ని కిటికీలు మూసి వేసి, బెడ్ రూమ్ లో ఒక చిన్న రంధ్రం నుంచి బయటకి చూస్తున్నాడు. ఇంతలో మోహన్ వాడికి వేరే బట్టలు, ఫస్ట్ ఎయిడ్ మందులు తీసుకొని వచ్చాడు.

“ఒక్క నిమిషం ఆగు మోహన్ అన్ని విషయాలు చెప్తాను” అన్నాడు కిరణ్. కొంత సేపు తర్వాత, కిరణ్ కాస్త స్థిమిత పడ్డాడు. “నేను రోజు మన వినాయకుని గుడి దగ్గర ఒక ముష్టి వాడ్ని చూస్తూ ఉంటా అన్నయ్యా, వాడికి నేను రెండు మూడు సార్లు డబ్బులు కూడా ఇచ్చాను, కానీ వాడు డబ్బులు వేసింది తీస్కోకుండా ఎదో చిన్న చిన్న మట్టి కుండలను మట్టిలో పాతుతూ ఉండేవాడు, జనాలు అందరు ఎదో పిచ్చోడు అని పట్టించు కోలేదు. నాకు ఎప్పుడూ ఆ కుండల్లో ఏముందో అని ఓ కూతుహలం”.

“అవన్నీ ఏమి పట్టించు కోకు రా వాడో పిచ్చోడు, నీ సివిల్స్ బుర్ర వాడి మీద వాడుతున్నావా? పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా?” అన్నాడు మోహన్

కిరణ్ :“చిన్న పామైన, పెద్ద కర్ర తో కొట్టాలి రా అన్నయ్యా!!”

మోహన్ : “అవన్నీ సరే ఈ దెబ్బలు ఎలా తగిలాయి?”

కిరణ్ :“నేను ఈ రోజు వరుణ్ వాళ్ళ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూసి వస్తుంటే ఆ ముష్టి వాడు ఆ కుండలని ఒక బస్తా లో వేసి ఎక్కడికో తీసుకెళ్తున్నాడు, నేను వాడ్ని ఆపి అందులో ఏముందో చూపించమన్నాను, వాడు నన్ను రాళ్లతో కొట్టబోయడు, నేను వాడి నుంచి తప్పించు కొని, ఆ బస్తా తీసుకోని పారిపోయాను, వాడు నన్ను తరుముతూ వచ్చాడు,పరిగెడుతూ కింద పడ్డాను, ఆ బస్తా బాగా బరువుగా ఉందని ఆ వీధిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ రూమ్ లో పెట్టి, పరిగిడుతూ వచ్చా”.

మోహన్ :“ఒరేయ్ నీకు అక్కర్లేని విషయాల్లో వేలు ఎందుకు పెడ్తున్నావు, వాడు ఏ గ్యాంగ్ రౌడీ అయ్యుండచ్చు, ఇలాంటి వాటికి నువ్వు పోలీస్ అయ్యేదాకా అయినా దూరంగా ఉండు”

కిరణ్ :“లేదు అన్నయ్యా నేను కాసేపట్లో అక్కడికి వెళ్లాలి, ఎవరైనా బయట ఉన్నారా అని చూస్తున్న”

మోహన్ :“నా మాట విను, అలాంటి వాటి జోలికి నువ్వు వెళ్లకు, నువ్వు ట్రాన్స్ఫార్మర్ రూమ్ లో పెట్టావ్ కదా, నేను మెల్లగా వెళ్లి ఆ బ్యాగ్ పోలీస్ కి ఇచ్చి వస్తాను, వాడు నన్ను చూడలేదు కదా” అన్నాడు మోహన్.

“నువ్వు ఒక్కడివే వెళ్ళద్దు అన్నయ్యా, నేనూ వస్తాను” అన్నాడు కిరణ్.

“నా మాట విని నువ్వు రెస్ట్ తీస్కో, నేను వెళ్తా” అని మోహన్ అన్నాడు.

సరే అన్నయ్యా అని కిరణ్ కాళ్ళకి, చేతులకి మందు రాసుకొని కట్టు కట్టుకొని, మోహన్ కి తన గొడుగు ఇచ్చాడు.

"వర్షం పడేలా ఉంది గొడుగు తీసుకోమని"

సరే అని మోహన్ గొడుగు తీసుకొని ట్రాన్స్ఫర్ రూమ్ కి వెళ్ళాడు. అక్కడ ఉన్న మట్టి కుండల బస్తా తీస్కొని మెల్లగా అక్కడ నుంచి బయల్దేరి, ఆ ముష్టి వాడి దెగ్గరకు వెళ్ళాడు, ఆ ముష్టి వాడు ఆ బ్యాగ్ చూడగానే ఆ బ్యాగ్ దగ్గరకి పరిగెట్టుకుంటూ వచ్చాడు మోహన్ వైపుకి.

అప్పుడు మోహన్ గట్టిగా ఆ ముష్టి వాడి చంప మీది కొట్టి "ఇన్ని రోజులు కష్టపడి, మేనేజ్ చేసి మా ఇండస్ట్రీ పక్కన ఉన్న కెమికల్ ఫ్యాక్టరీ నుండి చిన్న చిన్నగా ఆర్.డి.ఎక్స ని స్మగ్లింగ్ చేసి నీకు ఇచ్చాను. ఒక పెద్ద బేరం తీసుకొస్తే, సిగ్గులేకుండా మా తమ్ముడికి దొరికిపోయావ్, వాడో దద్దమ్మ కాబట్టి నాకు వచ్చి చెప్పాడు మన మట్టికుండల గురుంచి ". నువ్వు ముందు ఈ బ్యాగ్ తీసుకొని వెళ్లి పోర్ట్ దెగ్గర ఉన్న 343 కంటైనర్ లో పెట్టు. మిగిలింది నేను మేనేజ్ చేస్తా " అన్నాడు.

"సారి అన్నా, మీ తమ్ముడు అని, గన్ వాడలేదు, అయినా గట్టిగా కొట్టాను, తప్పించుకున్నాడు"

"వాడు మా నాన్న కొడుకు కానీ నా తమ్ముడు కాదు, త్వరలో పోలీస్ కుక్కగా మారుతున్నాడు, ముందు బయల్దేరు ఇక్కడ నుంచి" అన్నాడు మోహన్.

ఇంతలో పోలీస్ సైరెన్ తో, 2-3 జీప్ లో పోలీసులు  వచ్చి మోహన్ ని ఇంకా ఆ ముష్టి వాడ్ని పట్టుకొన్నారు.

చూస్తే వాన్ లో కిరణ్ ని చూసి, మోహన్  ఆశ్చర్యానికి గురిఅవుతాడు.

మోహన్ :"కిరణ్ నువ్వెంటిరా ఇక్కడ? నేను ఈ ముష్టి వాడ్ని పోలీస్ కి పట్టిద్దామని ఇటు వచ్చాను".

కిరణ్ : "పోలీస్ కుక్కా అని అన్నావ్ కదా అన్నయ్యా వాసన పసిగట్టి వచ్చాను, సారీ నాన్న కొడకా, సిగ్గులేదురా ఇలాంటి పనులు చేయడానికి? రోడ్డు మీద ఉన్న ముష్టి వాడ్ని అనుమానించిన నేనూ, ఇంట్లో ఏమి జరుగుతోందో తెలుసుకోలేను అని అనుకున్నావా?"

మోహన్ : "నువ్వు నన్ను పట్టించావ్, మరి అసలైన వాడ్ని ఎలా పట్టిస్తావ్ రా, అసలు మీ నాన్నే ఈ గ్యాంగ్ హెడ్ అని చెప్తే నీకు ఉద్యోగం ఎలా వస్తుంది? హ,హ,హ' అని నవ్వుతూ పోలీస్ జీప్ ఎక్కాడు మోహన్.

ఇంతలో డి.జి.పి వచ్చి "గుడ్ జాబ్ కిరణ్, ఎంతో రిస్క్ చేసి, నీ ఫ్యామిలీ అని తెలిసినా నిజాయితీ గా ఈ గ్యాంగ్ ని పట్టించావు, నీకు జాబ్ వచ్చేలా నేను చూసుకుంటాను. గొడుగు లో ఆడియో సెన్సర్ పెట్టి లొకేషన్ ఇంకా ఆడియో ద్వారా పట్టుకోడం సులువు అయ్యింది".

డి.జి.పి మాట్లాడుతున్నా, మోహన్ చెప్పిన మాటే బుర్రలో తిరుగుతోంది కిరణ్ కి, ఎప్పటి నుంచో కలవని తన తండ్రి దగ్గరకు బయలుదేరాలి అని నిర్ణయించుకున్నాడు కిరణ్.

-సత్య ఆదిత్య చేబోలు

ఈ రోజు నా కొత్త ఆఫీసుకి మొదటి రోజు,మొత్తం ఆరు రౌండ్లు ఇంటర్వ్యూలు క్లియర్ చేసి తెచ్చుకున్న ఉద్యోగం, కంగారు మరియు ఆనందం ఒకేసారి వస్తున్నాయి, ఆఫీస్ వారు పంపిన క్యాబ్ లో క్యాంపసుకు రీచ్ అయ్యాను, చాలా పెద్ద క్యాంపస్. క్యాంపస్ లోనే స్విమ్మింగ్ పూల్, థియేటర్, జిమ్ ఇలాంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి, అంతేకాకుండా ప్రతిదీ ఆటోమేటెడ్ పరికరాలతో నిండి ఉన్నాయి, జనాలు తక్కువ మిషిన్లు ఎక్కువ, కానీ చాలా అందమైన ఒక వింత ప్రపంచం లాగా ఉంది. నా మొదటి కంపెనీ లో రెండు సంవత్సరాలు ఎంతో కష్టపడి పనిచేసాను, సర్టిఫికేషన్స్ చేసాను కానీ పనికి తగ్గ గుర్తింపు రాలేదు, నేను నాన్ లోకల్ కావడం తో నన్ను పెద్దగా మానేజ్మెంట్ గుర్తించలేదు. చేసే పని కూడా చాలా రొటీన్ పని అయిపోడంతో కంపెనీ మారాను.

"ఇంటెలిజోన్" అనే ఈ కొత్త కంపెనీ లో జాయిన్ అయ్యాను, ఈ కంపెనీ ఉద్యోగి యొక్క కృషి మరియు మేధస్సు కి ఎంతో విలువని ఇస్తుందని తెలుసుకొని ఎలాగైనా ఈ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివి తెచ్చుకున్నాను. ఆఫీసులో అడుగు పెట్టగానే నా ఐడి కార్డు, లాప్టాప్ మరియు డెస్క్ అన్ని నాకు ఎక్కడ ఉన్నాయో మెసేజ్ రూపంలో వచ్చాయి. కొత్త లాకర్ దగ్గరకు వెళ్ళి, నా బయోమెట్రిక్స్ స్కాన్ చెయ్యగానే, లాకర్ ఓపెన్ అయ్యింది. చాలా కొత్తగా అనిపించింది, చుట్టూ చూస్తే అసలు ఆఫీస్ లో జనాలే లేరా అన్నట్టు ఉంది, సరే అని సామాన్లు తీస్కొని డెస్క్ దగ్గర కూర్చున్నాను. ఇంతలోనూ నాకు కాల్ వచ్చింది.

"వెల్కమ్ మిస్ వనిత, మీరు లాప్టాప్ ఓపెన్ చేస్తే, నేను మన టీం ని పరిచయం చేస్తాను" అని మా బాస్ కాల్ లో అన్నారు.

"ఒకే సార్" అని చెప్పి వెంటనే మీటింగుకు సిద్ధమయ్యాను.

"డోంట్ కాల్ మీ సార్, ఐ యామ్ విజయ్, జస్ట్ కాల్ మి విజయ్ " అని కాల్ కట్ చేశారు.

మీటింగులో మాట్లాడుతుంటే అర్ధం అయ్యింది, టీం చాలా పెద్దది అని, వేరు వేరు క్యాంపస్ లో వర్క్ చేస్తున్నారు అని. కృష్ణ, ఇమామ్, సోనియా, శాంతి నా ప్రాజెక్ట్ మేట్స్ అని పరిచయం చేసారు విజయ్.

"నీకు ఏమైనా హెల్ప్ కావాలంటే కృష్ణకి పింగ్ చెయ్యి, అతను బాగా గైడ్ చేస్తాడు" అని విజయ్ చెప్పారు.

"నీ క్యాంపస్ లో సోనియా, శాంతి ఉంటారు, మీరు ముగ్గురు కలిసి లంచ్ అండ్ స్నాక్స్ కి వెళ్ళవచ్చు" అన్నారు.

"హమ్మయ్య, కొంతమందిని అయినా కలవచ్చు" అని అనుకున్నాను.

అనుకున్నట్టే లంచ్ లో టీం మేట్స్ కలిశారు, మంచిగా మాట్లాడారు, నా సర్టిఫికెట్స్ చూసి మెచ్చుకున్నారు.

"వెరీ గుడ్, తక్కువ ఎక్స్పీరియన్స్ తోనే చాలా సర్టిఫికెట్స్ చేసావు, గుడ్ జాబ్ " అన్నారు.

మొదటి సారి నా కష్టాన్ని గుర్తించే టీం దొరికింది అని ఎంతో ఆనందం కలిగింది.

స్నాక్స్ టైంలో శాంతి మాట్లాడుతూ, "నీకు కృష్ణ మెంటార్ అని విజయ్ చెప్తుంటే విన్నాను, నువ్వు చాలా లక్కీ తెలుసా, తను చాలా స్మార్ట్, ఇంటెలిజెంట్, మన మొత్తం టీం లో, అసలు అతను సాల్వ్ చెయ్యని టాస్క్ లేదు" అని చెప్పింది. ఇంతలో సోనియా "కృష్ణ ప్రొఫైల్ ఫోటో చూడు వనిత, అసలు ఏమైనా హ్యాండ్సమ్ ఉంటాడా" అని చెప్పింది.

"నాకు అలాంటివి ఇంటరెస్ట్ లేవు సోనియా, ఐ యామ్ కమిటెడ్ టు వర్క్" అని టాపిక్ చేంజ్ చేశాను.
స్నాక్స్ బ్రేక్ తర్వాత డెస్క్ మీద కూర్చోగానే, కృష్ణ పింగ్ చూసాను.

“హాయ్ వనిత, మీకు ఏదయినా ఇష్యూ వస్తే చెప్పండి, మనం కాల్ లో కనెక్ట్ అయ్యి, రిసాల్వ్ చేద్దాం, అండ్ యు కెన్ పింగ్ మీ ఎనీ టైమ్” అని మెసేజ్ పెట్టాడు.

“షూర్ కృష్ణ” అని చెప్పి లాప్టాప్ క్లోజ్ చేసాను.

మరుసటి రోజు, “ఒక సాఫ్ట్వేర్ ఇన్‌స్టాల్ చేస్తుంటే ఇష్యూ ఒచ్చింది” వెంటనే కృష్ణ మెసేజ్ చేసాడు “ఏమైనా హెల్ప్ కావాలా?” అని. నా ప్రాబ్లెమ్ చెప్పాను, వెంటనే స్క్రీన్ షేర్ చేయండి అని చెప్పి ఇష్యూ రిసాల్వ్ చేసాడు.

అసలు అతని వేగాన్ని చూసి షాక్ అయ్యాను, ఇట్టే నా ప్రాబ్లెమ్ ని రిసాల్వ్ చేసాడు.

ఇలా ప్రతిసారి ఇష్యూ వచ్చినప్పుడల్లా, 30-40 నిమిషాల్లో సాల్వ్ చేసేసేవాడు, “అసలు నేను 3-4 గంటలు ప్రయత్నించినా అవ్వని పని అతను ఎలా చేస్తున్నాడు?” అని ఆలోచించి నా బుర్ర పాడయ్యేది. ఎలాగైనా నేను తనకన్నా బాగా పని చేసి ప్రాజెక్ట్ ని పూర్తిచేయ్యాలని రోజుకి 4-5 గంటలు ఎక్కువ ఇంటికి వచ్చి మరి పనిచేసేదాన్ని.

“యు ఆర్ రియల్లీ డూయింగ్ గుడ్ అని” విజయ్ మెచ్చుకుంటే “మన కృష్ణ గైడెన్స్ కదా” అని ఇమామ్ అన్నారు. నా కష్టం అంతా కృష్ణకి వెళ్లిపోయింది అని అనిపించింది. ఎంతో బాధ వేసింది, ఈసారి అసలు కృష్ణ హెల్ప్ తీసుకోకూడదు అని దృఢ నిర్ణయం తో కష్టపడి పనిచేసాను. ఎంత పని చేసినా, నా వర్క్ లో కొంత క్రెడిట్ కృష్ణ కి దక్కుతోంది, నేను విజయ్ దగ్గర మంచి ఇంప్రెషన్ తెచ్చుకోవాలి అని విజయ్ కి మెసేజ్ చేసాను, “విజయ్, ఏదయినా క్రిటికల్ ఇష్యూ ఉంటే చెప్పండి, ఐ హావ్ సం టైం టుడే అని చెప్పాను”.

“సరైన సమయానికి అడిగావు వనిత, ఇప్పుడే కృష్ణ ఒక ఇష్యూ తో కష్టపడుతున్నాడు, నువ్వు ఏమైనా చూస్తావా? “ అని అడిగారు విజయ్.

“ఎస్!!! ఇదే కరెక్ట్ అవకాశం, నేను ఎలాగైనా ఈ ఇష్యూ ని సాల్వ్ చేసి కృష్ణ కన్నా నేను తెలివైన దానిని అని ప్రూవ్ చెయ్యాలి” అని రెండు రోజులు నిద్రహారాలు మాని మరీ పనిచేసాను, చివరికి సాల్వ్ అయ్యింది. నా ఆనందానికి హద్దులు లేవు, మరుసటి రోజు మీటింగ్ లో విజయ్ నాకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు ఇచ్చారు. అందరు మెచ్చుకున్నారు, కృష్ణ తప్ప. సాయంత్రం 4 గంటలకు కృష్ణ మెసేజ్ చేసాడు, “ఇప్పటికి వీడి ఇగో తగ్గింది అన్నమాట” అని అనుకొని మెసేజ్ చూసాను “హాయ్ వనిత, నువ్వు సాల్వ్ చేసిన కోడ్ లో చిన్న ఇష్యూ ఉంది, అది కరెక్ట్ చేసాను, లైన్ 343 లో చిన్న సవరణ చేసాను” అని పంపాడు. నా రక్తం ఉడికిపోయింది, వెంటనే కాల్ చేసి “నేను ఇష్యూ సాల్వ్ చేసాను అని ఇగో తో నా మిస్టేక్స్ వెతకాల్సిన అవసరం లేదు కృష్ణ “ అని చెప్పి కాల్ కట్ చేశా.

“ఐ యామ్ సారీ, నేను హర్ట్ చేయాలనీ చెయ్యలేదు, విజయ్ రివ్యూ చేయమన్నారని చేసాను” అని పింగ్ చేసాడు.

రిప్లై ఇవ్వలేదు నేను, వెంటనే వీడియో కాల్ చేసాడు, మొదటి సారి తనని చూసాను, నిజంగా చాలా అందంగా ఉన్నాడు, అసలు అంత పర్ఫెక్ట్ ఫేస్ ని ఎప్పుడూ చూడలేదు. అతను మొహం చూసేసరికి తన మీద కోపం అంతా పోయింది. మనసులో అనుకున్నా, “అసలు అతను చేసిన తప్పేంటి, నేనే అనవసరంగా పిచ్చి ఆలోచనలతో అతన్ని తిట్టుకున్నాను”. “ఐ యామ్ అల్సో సారీ కృష్ణ” అని ఫోన్ కట్ చేశాను.

మెల్లగా మా ఇద్దరి మధ్య స్నేహం పెరిగింది, ఎప్పుడు నేను నా గురుంచి చెప్పడమే గాని, కృష్ణ తన గురుంచి ఎప్పుడూ చెప్పలేదు, నేను చెప్పే విషయాలన్నీ ఎంతో ఇంటరెస్ట్ తో మాట్లాడేవాడు అసలు బయట ప్రపంచమే తెలియదా అన్నట్టు ఉండేవాడు. “నువ్వు హాలిడేకి వెళ్ళాలి కృష్ణ” అని చెప్తూ ఉండేదాన్ని. “నాకు అంత స్కోప్ లేదు వనిత, ఆఫీస్ వర్క్ లో బిజీ “ అని చెప్తూ ఉండేవాడు.

ఒకరోజు, కృష్ణ ప్రొఫైల్ చూసాను, చూస్తే బెంగళూరు క్యాంపస్ అని ఉంది, తన బర్త్డే మూడు రోజుల్లో ఉందని తెలుసుకుని అతనికి సర్ప్రైస్ చేద్దాం అని బెంగళూరు కి టికెట్ బుక్ చేసుకున్నాను. కరెక్ట్ గా మిడ్నైట్ 12 గంటలకి కాల్ చేసి "డెక్కన్ కేఫ్" కి రమ్మన్నాను, తను ఎంతో ఆనందించాడు కానీ వర్క్ లో ఉన్నాను, రాలేను అన్నాడు. నాకు చాలా కోపం వేసింది ఇంత అర్ధరాత్రి ఒక అమ్మాయి ఫోన్ చేసి రమ్మంటే రాడేంటి? అసలు ఇప్పుడు ప్రాజెక్ట్ వర్క్ ఏంటి? అని క్యాబ్ వేసుకుని బెంగళూరు ఆఫీస్ కి వెళ్ళాను. అక్కడ సెక్యూరిటీ నన్ను లోపలకి వెళ్లనివ్వలేదు, నేను ఇదే కంపెనీ లో వర్క్ చేస్తున్నాను అన్నా ఒప్పుకోలేదు.

ఇంక ఏమి చెయ్యాలో తెలియక విజయ్ కి ఫోన్ చేసి జరిగింది చెప్పాను, "ఒక్కసారి కృష్ణ ను బయటకి రమన్నండి విజయ్" అని అన్నాను. అప్పుడు ఆయన ఎంతో సంకోచంగా, "నీకు నేను ఒక విషయం చెప్పాలి, నువ్వు రూం కి వెళ్ళిపో వనిత" అని చెప్పారు.బాధతో నేను రూంకి చేరాక కాల్ చేసాను, "ఈ విషయం మన ఇద్దరి మధ్యే ఉండాలి వనిత, కృష్ణ ఈస్ నాట్ ఏ హ్యూమన్" అని ఆయన చెప్పారు. ఆ మాట వినగానే నేను ఒక్కసారిగా షాక్ అయ్యాను, ఒక్క క్షణం నమ్మలేకపోయాను. "ఆయన ఒక ఏజెంట్ ఏ.ఐ, అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పని చేసే ఒక వర్చువల్ వర్కర్. ఆయన మనిషి కాదు వనిత, సాఫ్ట్‌వేర్ లోనే ఉండే ఒక బృహత్తరమైన ఆర్టిఫిషియల్ మెషిన్," అని వివరించారు. "ఆయన ముఖాన్ని ఇండియాలోని ప్రముఖ హీరోల ముఖ విశేషాలు, హావభావాలు, వ్యక్తిత్వం అన్నిటినీ ఎనలైజ్ చేసి, కలిపి రూపొందించాము. మన సంస్థలో పనిచేసే అత్యుత్తమ ఏ.ఐ. వర్కర్ ఆయనే."

"నిజానికి మన ఆఫీసుల్లో ఉన్న సగం మంది ఉద్యోగులు నిజమైన మనుషులు కారు, వాళ్లంతా ఏజెంట్ ఏ.ఐలే. ఇది మన కంపెనీ యొక్క భవిష్యత్ లక్ష్యం వర్చువల్ వర్క్‌ఫోర్స్‌తో ప్రపంచంలో ముందుండటం" అని చెప్పారు. "కానీ విజయ్, నేను కృష్ణతో వీడియో కాల్‌లో మాట్లాడాను కదా!" అని నేను అడిగాను. "అది అడ్వాన్స్డ్ టెక్నాలజీ వనిత, నువ్వు తేడా గుర్తించలేవు. అంత రియలిస్టిక్‌గా తయారుచేసాం మేము" అని చిరునవ్వుతో చెప్పారు. ఎంతో నిరాశ పడ్డాను, ఈ విషయం ఎవరికీ చెప్పదు అని విజయ్ ప్రామిస్ తీసుకున్నారు.

నాకు నవ్వాలో ఏడవాలో అర్ధం కాలేదు. ఇంక మరుసటి రోజు ఆఫీస్ కి వెళ్ళాక, కృష్ణ మెసేజ్ చూసాను "యు ఆర్ ఏ గుడ్ హ్యూమన్" అని, చదివి మనసులో చిన్నగా నవ్వుకున్నాను. నాది ఇంక కృష్ణ ది చాట్ హిస్టరీ చూసాను. పాపం నిజంగానే ఏ.ఐ, నేనే ఒక్కసారి కూడా అతను మిషిన్ అని చూడలేకపోయాను. మిషిన్ అయినా సరే, నాతో గడిపిన ప్రతి సంభాషణలో ఓ మానవీయత, ఓ తోడు ఉండటం లాంటి అనుభూతి ఇచ్చాడు. నిజంగా మనుషులు కూడా అంత నిస్వార్థంగా ఉండలేరేమో. ఇంతలో సోనియా వెనకాల నుంచి "ఏంటే అప్పుడే లైన్ లో పెట్టేశావా కృష్ణ ని అంది" నేను "లేదే, నేనే లైన్ లో నుంచి తప్పుకుంటున్నా" అని అన్నాను.

-సత్య ఆదిత్య చెబోలు

# పిల్ల దయ్యం కవిత వేముల

అది 1980 సంవత్సరం. తెలంగాణ రాష్ట్రం లోని తిమ్మాపురం కి వెల్దామా?

తిమ్మాపురం పాఠశాల కు ఓ పాత కథ ఉంది. పాఠశాల వెనక స్మశానం!!.

వుడాల మర్రిచెట్ల మధ్య ఉన్నఆ శ్మశానంలో ఒక దయ్యం తిరుగుతుందని స్కూల్ పిల్లల నమ్మకం. చాలా ఏళ్ల క్రితం, స్కూల్ హాస్టల్‌లో చదువుతున్న ఓ విద్యార్థిని అకస్మాత్తుగా చనిపోయిందట. ఆమెకు అంత్యక్రియలు అక్కడే జరిగాయి. అప్పటినుంచి సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆ ప్రాంతం విచిత్ర శబ్దాలతో, భయానక సంగటనలతో నిండిపోతుందని చెబుతుంటారు.

ఒక సాయంత్రం, హరిష్ తన బంతి పొదల్లోకి దొర్లినప్పుడు, బంతి వెతికే నెపంతో ఆ వుడాల మర్రిచెట్ల వైపుకు వెళ్ళాడు. వినయ్, తేజస్వి హరిష్ వెనకాల పరుగెత్తుతున్నారు. అప్పుడు ఓ ఉలికిపాటు కలిగించే గర్జన. దట్టమైన మబ్బులోంచి కనిపించింది తెల్లని యూనిఫారంలో ఉన్న GIRL GHOST... ఆమె కళ్లలో కోపం. హరీష్ ఒక్కసారిగా అక్క వైపుకు పరుగెత్తాడు. పాపం దడుపుతో వాడి చెడ్డి తడసి పోయింది.

తేజస్వి, వినయ్ లు కూడా సడెన్ గా షాక్ లోకే వెళ్ళి పోయారు. కాళ్ళు, చేతులు ఆడలేదు. వాళ్ళు తేరుకునే లోపే ఆ పిల్ల దయ్యం ఒక్క వెలుగు వెలిగి మాయం అయిపోతుంది. ఇంతకి మీకు చెప్పలేదు కదా. తేజస్వి, వినయ్ మంచి స్నేహితులు. ఆ స్కూల్లో చదువుకుంటున్నారు. హరీష్, తేజస్వి తమ్ముడు.

తేజస్వి తన డిటెక్టివ్ మోడులోకి వెళ్లి పోయింది. అసలు ఆ దయ్యం కళ్లలో ఎందుకు ఆ కోపం, ఆవేదన? "ఆ దయ్యం వారికి ఏదో చెప్పలనుకుంటుంది?" అని దీర్గలోచనలో పడిపోయింది. ఇలా ఆలోచిస్తూ వినయ్, హరీష్ తో ఎలాగైనా ఈ మిస్టరీ సాల్వ్ చెయ్యదానికి నాకు మీ సాయం సహాయం కావాలి అని అంది. ముందు వారు ఒప్పుకోలేదు.

వినయ్ వెంటనే "నీకేమైనా పిచ్చా తేజస్వి, ప్రధానోపాధ్యాయురాలు మేరీకి తెలిస్తే మన పని గోవిందా...స్కూల్ నుండి సస్పెండ్ చేస్తారు" అన్నడు సీరియస్‌గా. అక్క నాకు చాలా భయం వేస్తుంది. ఐనా అమ్మ, నాన్నకు తెలిస్తే మనకు దెబ్బలే అన్నడు హరీష్ . కానీ తేజస్వి చాలా బ్రతిమాలిన తర్వాత ఆ investigation కి బలవంతంగా సరే అన్నారు. ముగ్గురూ కలిసి పాఠశాల లైబ్రరీ లో పాత పుస్తకాలు, రికార్డులు, తవ్వడం మొదలు పెట్టారు. అదృష్టవశాత్తు వారికి గుబురుగుల్ళు మధ్య, గులాబీ రంగులో మెరిసే ఒక పాత డైరీ దొరికింది.

తేజస్వి డైరీ ఓపెన్ చేస్తే ఆ డైరీ నుండి ఒక అమ్మాయి ఫోటో జారి నేలపై పడింది.

జాగ్రతగా చూస్తే, ఆ ఫోటోలో ఉన్న అమ్మాయికి, దయ్యానికి పోలికలు ఉన్నట్టు అనిపించింది .. తేజస్వి గబ గబా ఆ ఫోటో బ్యాగ్ లో పెట్టుకోని ఇంటికి తీసుకెళ్లింది.

ఆ రాత్రి తేజస్వికి నిద్రలో దెయ్యం మళ్లీ కనిపించింది.. నన్ను ఎందుకు ఇలా వెంటపడుతున్నావు అని దయ్యాన్ని

తేజస్వి అదిగితే "నా ఫోటో తెచ్చుకున్నవు, నువ్వు నాకు సాయం చేస్తావని నమ్మకం కాబట్టి వచ్చాను" అన్నది. ఈసారి కోపంగా కాదు, యేదో అభ్యర్థన— దెయ్యం కళ్లలో నీరు. ఆమె చేతులతో హెచ్చరికగా స్కూల్ వెనక చెట్ల వైపు చూపిస్తూ.... మరుసటి రోజు ఉదయం అమ్మ కేకతో తేజస్వికి గబాల్న మెలుకువ అయింది.

ప్లాన్ ప్రకారం లంచ్ బ్రేక్ లో తేజస్వి, వినయ్, **హరిష్ లు** దయ్యం చెప్పిన గుర్తుల సాయంతో స్కూల్ వెనక చెట్ల దెగ్గరికి భయం, భయంగా వెళ్ళారు.

**ఆ చెట్ల వెనకే ఒక పాత పెంకుటిల్లు**.

ఆ ఇంటి నుండి ఒక ముసుగులో ఉన్నవ్యక్తి తలుపుకు తాళం వేసి బయటకు వెళ్ళి పోవడం చూస్తారు. ఇది సెక్యూరిటీ గార్డ్ క్వార్టర్స్ అని వినయ్ అన్నాడు. పక్కింటి లాస్య అక్క యెప్పుడో అన్నట్టు గుర్తు.

తేజస్వి, వినయ్ **లు** ఒక రాయితో **గుడిసె** తాళం విరగొట్టి తలుపు మెల్లగా తోసారు. ముగ్గురికి గుండెల్లో రైళ్లు. చెమటలతో తడిసి పోయారు...

అంతే..అలా తెరచినప్పుడు కనిపిస్తుంది...... రసాయన పరికరాలతో వున్నా ఒక చిన్న ప్రయోగశాల.

అక్కడ తెల్ల ప్యాకెట్లు, కొన్నిమందు బాటిళ్లు. వాళ్లకు అర్థమైంది— అక్కడ **ఏవో డ్రగ్స్ తయారీ చేస్తున్నారు.**

అంతే కాదు, **ఉన్నత తరగతుల పిల్లలకి ఇవి అమ్ముతున్నట్లు టేబుల్ చివర ఒక డైరీలో రికార్డులు** ఉన్నాయి.

అందులో 35వ పేజీలో వినయ్ అన్న ప్రణయ్, లాస్య అక్క పేర్లు కూడా ఉన్నట్టు గమనించారు.

ఇంతలో ఒక విచిత్రమైన కాంతి గది అంతా వ్యాపించింది.

అదే **పిల్ల** దెయ్యం. ఆమె కొన్ని సంకేతాలను ఇవ్వడానికి ప్రయత్నిస్తోంది.

దెయ్యం సంకేతాలు తేజస్వికి కొంచం కొంచంగ అర్థం అవుతున్నాయి.

**ఈ** దెయ్యం **పిల్లలను కాపాడాలని చూస్తోంది. ఆమె మరణం ఈ ముసుగుమనిషి వల్లే జరిగింది**. అతను

తన అక్రమ చర్యలు దాచేందుకు ఆ అమ్మాయిని అడ్డుగా వాడి, ప్రమాదానికి గురిచేశాడని తేజస్వికి అనుమానం వచ్చింది.

తేజస్వి గుండెల్లో బాధ, భయం, ధడ. "అసలేమి జరుగుతోంది ఇక్కడ? దెయ్యం కథ వెనుక వున్న ఆ నిజం

ఏంటో అందరు పిల్లలు తెలుసుకోవాలి," అని నిర్ణయించుకుంది. ఆ రోజు సాయంత్రం పిల్లలంతా స్కూల్ నుండీ

ఇంటికి వెళ్ళడానికి బస్ ఎక్కిన తరువాత, తేజస్వి, వినయ్ లు మాత్రం బస్సు ఎక్కలేదు. బస్సు డ్రైవర్ తో వాళ్ళు ముఖ్యమైన క్లాస్ ఉందని చెప్పారు.

బడి అయిన తర్వాత ఇంటికి లేట్ గా వస్తామని, ట్యూషన్ క్లాస్ ఉందని ముందు రోజు ఇంట్లో కూడ అబద్ధం చెప్పరు.

చీకటి పడ్డ తరువాత ఇద్దరు పాఠశాల వెనుక ఉన్న పెంకుటింటికి ఎవరు లేని సమయం చూసి లోపలికి వెళ్ళారు.

ఆధారాలు వెతుకుతుంటే, వారికి ఒక పాత అట్ట పెట్టె దొరికింది.

ఆ పెట్టెలో ఒక ఫొటో ఆల్బం గుర్తిస్తారు. అందులో ఓ చిన్నారి అమ్మాయి— దెయ్యంగా కనిపించే అమ్మాయి— సెక్యూరిటీ గార్డు రామ్మూర్తితో కలిసి తీసుకున్న పిక్!

ఇంకో ఫొటోలో అమ్మాయి ఓ కాగితం పట్టుకొని ఉంది. జూమ్ చేస్తే... అదో ప్రిన్సిపల్‌కు రాసిన లేఖ.

**"మా మామ తప్పు చేస్తున్నాడు... నాకు తెలిసింది. ఇది చెప్పితే నేను ప్రమాదంలో పడతాను."**

బయట యేదో అడుగుల చప్పుడు. **వినయ్** "యెవరో వస్తున్నారు, నేను వెళ్లి చూస్తాను." తేజస్వికి చెప్పి అతను గది నుండి బయటకు పరుగెత్తాడు. ఇప్పుడు తేజస్విని ఒంటరిగా ఉంది.

"ఆమె నిజంగా మంచి దెయ్యం ... సత్యాన్ని బయటపెట్టాలనే ప్రయత్నంలోనే ఆమె ప్రాణాలు పోయాయి," స్వగతంగ అనుకుంది తేజస్వి. కానీ ఆమెకి తెలియదు—ఆ క్షణం ఎవరో గదిలోకి వచ్చారు.

**రామ్మూర్తి** అంతలోనే తేజస్విని వెనుక నుండి గట్టిగా పట్టుకోని, పక్కనే ఉన్న చీకటిగదిలోకి తోసి బయట తాళం వేసాడు. తాను చుట్ట తాగడానికి బయటకు వెళ్ళాడు. కాని రామ్ మూర్తి కి తేలియడు తేజస్వి తన జడ రిబ్బన్ చీకటి గది ముందు పడేసిందని!

తేజస్వి గదిలో చిక్కుకుపోయిన సమయంలో, వినయ్ తేజస్విని వెతుక్కుంటు చివరికి చీకటిగది దెగ్గరికి వచ్చాడు. గది ముందు తేజస్వి రిబ్బన్ కనపడింది.

కోడ్ భాషలో తేజస్విని పిలిచాడు. వెంటానే తలుపు కింద నుండి తేజస్వి sos నోట్ పంపింది.

ఆమె నుంచి వచ్చిన ఆ SOS నోట్ చదివిన వెంటనే, పోలీస్‌లకు రిపోర్ట్ చేసే సమయం వచ్చిందని వినయ్ కి అర్థమైంది.

**అప్పుడు సమయం: రాత్రి 7:30. చీకటి పడిపోతున్నది. వినయ్ కు బాగా చలి వేస్తుంది, ఆకలి వెస్తుంది.**

**పాఠశాల గేట్లు మూసేసారు.. స్కూల్ ప్రాంగణం నిశ్శబ్దంగా, ఎటు చూసినా చెట్లను తాకే గాలే వినిపిస్తోంది.**

వినయ్ దగ్గర చిన్న పెన్టార్చ్ మాత్రమే ఉంది. అతను స్కూల్ ప్రధాన ద్వారం దారిని వెతికాడు—కానీ తలుపులు గట్టిగా మూసేసారు. అప్పుడే ఒక పక్కన ఉన్న **చెట్టు గుర్తొచ్చింది**. గోడకి అద్దంగా పెరిగిన పెద్ద చెట్టు. చీమల గూళ్ళతో నిండిన దానిపై ఎక్కడం తేలికైన పని కాదు. కానీ తేజస్వి కోసం ఎలాగైనా బయటికి వెళ్లాలి.

వినయ్ **చెట్టు ఎక్కాడు. అతని చేతులు చీలిపోయాయి, పచ్చి ఆకుల మీద రక్తపు గీతలు.** పైవైపు గోడ మీద జంప్ చేసినప్పుడు కాలు నొక్కినట్లు మరుక్షణం భూమిని తాకింది. గట్టిగా బీభత్సమైన తాకిడి. ఓ చిన్న బిగుసుకొన్న అరుపు.. కానీ తను ఆగలేదు.

దూసుకెళ్లాడు స్కూల్ అవతల ఉన్న పాన్ షాపుకి. ఒకే ఒక్క ల్యాండ్‌లైన్ ఫోన్ ఉండే చోటు అదే. దుకాణం మూసుంది. కానీ వినయ్ మెల్లిగా తలుపు తట్టాడు. వెనక నుండి ముసలి షాప్ యజమాని వచ్చి ఫోన్ చేయాలి అంటే మొదట జాలి చూపలేదు.  షాప్ ఓపెన్ చేయ్య లేదు. కానీ వినయ్ గంభీరంగా చెప్పిన వైనం విని సడన్‌గా అతను కూడా తలాడించాడు.

**"పోలీసు స్టేషన్ నంబరు ఇవ్వు అంకుల్—ఇక్కడ** స్కూల్**లో నిజంగా ఒక క్రిమినల్ ఉన్నాడు. మా ఫ్రెండ్ ని కిడ్నాప్ చేశాడు.**"

వినయ్ తన కాలు బెణుకుతో కుంటు కుంటు వచ్చి, రక్తం కారుతున్న చేతితో ఫోన్ పట్టుకున్నాడు. మరో అరగంటలో, పోలీస్ వాహనమొకటి స్కూల్ గేటు ముందు ఆగింది. తేజస్వి, వినయ్ పోలీస్ లకు జరిగిన కథ అంత చెప్పి, ఫోటోలు, సాక్ష్యాలు చూపించి గుడిసె వైపుకు తీసుకెళ్లారు.. విషయం తెలిసి ప్రధానోపాధ్యాయురాలు మేరీకి గబా గబా అక్కడికి చేరుకుంటుంది.. రామ్మూర్తి బండారం అంతా బయట పడింది. పోలీస్లు రామ్మూర్తి ని అరెస్ట్ చేశారు.

పిల్ల దయ్యం పుణ్యమా అని తేజస్వి, వినయ్, హరిష్ పోలీసులకు మాదకద్రవ్యం దాడిలో సహాయం చేసి అందరితో శభాష్ అనిపించుకున్నారు.